# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 06 ఆగస్టు, 2025 | పేజీలు :08


### పిహెచ్‌సి, అంగన్‌వాడీ తనిఖీ



2 లో

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం





2 లో

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం





## ఆధార్ నవీకరణ క్యాంపును వినియోగించుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అప డేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీ లించి అనంతరం మాట్లాడుతూ ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని, ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచి తంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫిం గర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అ డ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లిం చాలని కలెక్టర్ అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధి కంగా డి మాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్వో (యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనే జర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్య క్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుదవారం కలెక్టరేట్ మినీ సమావేశ మంది రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్య క్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆగష్టు 11 నాడు అల్బెండ జోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లా లోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఆగష్టు 11 రోజున స్కూల్, కాలేజీ, ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలం దరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ ఈ రోజున మిస్ అయిన పిల్లలకు ఆగష్టు 18 నాడు మాప్ ఆప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వై జర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వామ్యులు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫ్ఫె క్టులు ఏమి ఉండవువని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించా లని సూచించారు.జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి రజిత మాట్లా డుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో అల్బెండ జోల్ మాత్రలను 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి వేయాలని, గ్రామాల్లో పట్టణంలో ముందుగా చాటింపు చేయాలని సూచించారు. ఈ సమావేశం లో డి.ఎం.హెచ్.ఓ. డా. రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. పెంచాలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి వినోద్ కుమార్ డి.డబ్ల్యూ.ఓ, లక్ష్మి రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.పి.ఓ షరీఫ్టీన్ మున్సిపల్ కమిషనర్లు ,ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) గ్రామంలో ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ,గది,మందుల నిల్వ గది,ఇంజెక్షన్ల గదిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై అధికారులతో సమీక్షించారు.ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల వివరాలు,మందుల వినియోగం, నిల్వలు, టీకాలు తదితర వివరాలన్నీ రిజిస్టర్లలో నమోదు చేయాలనీ అధికారులకు సూచించారు.వర్షాకాలంలో రోగుల సంఖ్య పెరగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే సమకూర్చుకో



వాలని ఆదేశించారు.వైద్యులు,సిబ్బంది పూర్తి అంకిత భావంతో రోగులకు సేవలు అందించాలనీ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రైవేటు స్థాయిలో వైద్యం అందుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు.ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు,ఇంజెక్షన్లు, సెలైన్‌లను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సే ఉత్తమమని ప్రజలకు వివరించారు.ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి,ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు,వైద్యాధికారి సౌమ్యఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల:** మల్యాల మండలం ముత్యం పేట11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధి లో బుధవారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 8.30 గంటల నుండి 12 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ ఈ దయానంద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో ముత్యం పేట, గుడిపేట గ్రామాల వ్యవసాయబావులకు ,గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ వివరించారు.ఈ అంత రాయానికి వినియోగ దారులు సహకరించాలనిఏ ఈ కోరారు.

## పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలే మొదటి టీకా

జగిత్యాల ప్రాజెక్ట్ సిడిపిఓ మమత

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలో జగిత్యాల మండలంలోని ధరూర్ గ్రామ పంచాయితీ, గోవిందపల్లి అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవలకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట్ 1 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పుట్టిన ప్రతి బిడ్డకు ఒక గంటలోపు ముర్రుపాలు తాగించాలి. ఈ ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని మురుపాలలో బిడ్డకు అది మొదటి టీకా అని పాలలో కొలస్ట్రం అనే విటమిన్ ఉంటుందని లాక్టోజ్ అని



తీయని తల్లి పదార్థం ఉంటుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ప్రేమ అనుబంధం పెరుగుతుందని అని ఆరోగ్యం తెలివితేటలు ఎక్కువగా ఉంటాయని సిడిపిఓ మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సూపర్వైజర్ నిర్మల, పంచాయతీ సెక్రెటరీ అజయ్, అంగన్వాడి టీచర్స్ విజయ , ప్రణిత , సరిత, హరిత, గంగజమున,ఆయాలు, గర్భిణీలు బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజా పక్షం/ వేములవాడ:** అంజన్న ఆలయంలో అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద ముప్పై ఒక లక్షల రూపాయలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం ఆలయం వద్ద పరిశీలించి ఆలయ ఈవో శ్రీనివాస్‌నకు, అధికారులకు పలు సూచనలు చేశారు. సిరిసిల్ల కరీంనగర్ ప్రధాన రహదారి మధ్య నుంచి 50 ఫీట్ల దూరం నుంచి ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియ ఇటీవల పూర్తి అయిందని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచండి

ఎంపిడిఒ మహమ్మద్ సలీం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచేలా కార్యదర్శులు చొరవ చూపాలని ఎంపిడివో మహమ్మద్ సలీం అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఎర్దండి, మూల రాంపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంపిడివో సలీం మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు గ్రామాలలో లబ్దిదారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలని, అదే విధంగా ఇప్పటి వరకు పనులు ప్రారంభించని లబ్దిదారులతో వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిలకు ఆయన సూచించారు. ఆయా గ్రామాలలోని నర్సరీలను ఎంపిడివో సందర్శించారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని



రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపిడివో సలీం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపివో కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు మనోజ్, ప్రసాద్, కారోబార్ రతన్, ఫీల్డ్ అసిస్టెంట్ హుజుర్ బాషా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కిడి నర్సక్క, బట్టు రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అక్రమాలపై విజిలెన్స్ అధికారులు విచారణ

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల మున్సిపాలిటీలో జరిగిన పలు అక్రమాలపై విజిలెన్స్అధికారులు విచారణ చేపట్టారు. విజిలెన్స్ సీఐ వరుణ్‌తో సహా 18 మంది సభ్యులతో కూడిన విజిలెన్స్ టీం పలు సెక్షన్‌లో ఫైళ్లను తనిఖీ చేశారు. 2023 సంవత్సరంలో పలు అవతవకలు జరిగాయని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఎంక్వైరీ చేపట్టడం జరిగింది. మున్సిపాలిటీలో పలు సెక్షన్లకు సంబంధించిన సమాచారం కొరకే ఇదివరకే కొన్ని సార్లు లేఖలు రాసిన విజిలెన్స్ అధికారులు గత నెలలో జిల్లా కలెక్టర్‌కు రిమైండర్ జారీ చేశారు. బల్దియాలోని రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, అకౌంట్స్ విభాగాలకు సంబంధించి రికార్డులు పరిశీలించారని తెలిపారు.

## కాళ్వేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం విష ప్రచారం

మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్


**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై వాస్తవ విషయాలను మాజీ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించగా, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. దీనికి మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, పార్టీ ముఖ్య నాయకులు కౌశిక హరి, గంట రాములు, రఘువీర్‌సింగ్, ఉప్పు రాజ్‌కుమార్, గోపు అయిలయ్య యాదవ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు హాజరై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసే కుట్రలను ప్రజల గుర్తించి, రాబోయేఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై కక్షతోనే పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఏమైనా కక్షలు ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలనే కానీ, అమాయక రైతులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ఓవైపు వర్షాలు పడక.. ప్రాజెక్టు నీళ్లు విడుదల చేయక.. ఎరువుల కొరత.. వేసిన పంటలు ఎండిపోయి రాష్ట్రంలో ఎవుసం ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిలో నీళ్లు వృధాగా పోతున్నా కూడా పంటలకు సాగు నీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాలం చెల్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నుంచి వెంటనే నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు బ్యారేజ్ లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. కేసీఆర్‌పై కక్ష్యతో చుక్క నీళ్లు ఆకుండా గేట్లు తెరిచి పెట్టారని, కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె ఆవిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లి జిల్లా ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ, నేడు మేడిగడ్డ బరాజ్‌లో రెండు ఫిల్లర్లు కుంగిపోతే తాత్కాలిక మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటై రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని విమర్శించారు.

## పిహెచ్‌సి, అంగన్‌వాడీ తనిఖీ

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు నమోదు పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అదనపు రేషన్ ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఎవరైనా అతిగా బరువు తక్కువగా ఉంటే వారిని గుర్తించిన కరీంనగర్ ఎన్‌ఆర్‌సి కేంద్రానికి రిఫర్ చేయాలన్నారు. అంగన్‌వాడీలో ఇచ్చే డైట్ మెనూ అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషినల్ కలెక్టర్ మందుల నిల్వలను, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఓపి, ఐపి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను ఆరాతీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీధర్, ఏపివో తదితరులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు

దైవ దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా ఘటన



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలపూర్ సమీపం శివారు సబ్‌స్టేషన్ వద్ద చెట్టును ఢీకొన్న కారు. దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన చోటు చేసుకుంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన గాడిపెల్లి నరేష్, సన్ ఆఫ్ కిషన్ (36) అతని భార్య ఇద్దరు పిల్లలు, వాళ్ల బంధువులు యాదగిరి గుట్ట దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఐలాపూర్ శివారులోని చెట్టుకి వీళ్ల కారు ఆకస్మాత్తుగా ఢీ కొట్టడంతో కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి గాడిపెల్లి నరేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. మిగతా వారికి గాయాలు కాగా, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని కోరుట్ల ఎస్ఐ తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 58 మందికి జరిమానాలు

సిరిసిల్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాలు జైలు శిక్ష తప్పదని సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 58 మంది పట్టుబడగా వారిని సిరిసిల్ల పోలీసులు మంగళవారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 58 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.వీరికి ట్రాఫిక్ ఎస్.ఐ దిలీప్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎంపిడిఒకు సన్మానం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇటీవలే నూతన ఎంపిడివోగా మహమ్మద్ సలీం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాజా మాజీ మండల కో ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, ఎంపిడివో మహమ్మద్ సలీంను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా




**ప్రజాపక్షం/ కరీంనగర్:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్‌పీసి) ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. మూడు దశల్లో నిర్వహించే ఉద్యమకార్యచరణలో బాగంగా యూటిఎఫ్, డిటిఎఫ్,టిపిటిఎఫ్,బిటిఎఫ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నిసార్లు కావాలినంత సమయం ఇచ్చినప్పటికీ కేవలం నెల జీతాలు ఒకటవ తేదిన ఇవ్వడం తప్ప అన్ని రకాల బిల్లులు, డిఎలు, పీఆర్సీ,పెండింగ్ లో ఉంచడం, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయకపోవడం వలన ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర వేదనకు గురవుతున్నారని, అందువల్ల పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు,డిఏలు విడుదల చేసి, పీఆర్సీ అమలు చేయాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు బడ్జెట్ లో తక్కువ నిధులు కెటాయించడం, వందలాది మండలాలకు ఫుల్ టైం ఎంఈవోలను నియమించక ఇంచార్జీలతో నెట్టుకురావడం సరికాదని అన్నారు. రెగ్యులర్ ఎంఈవోలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతుల షెడ్యూల్ ఇవ్వకుండా కేవలం పదోన్నతుల షెడ్యూల్ ఇవ్వడం కరెక్ట్ కాదని, బదిలీలు సైతం నిర్వహించాలని అన్నారు. జివో 25లోని లోపాలను సవరించి 40 మంది విద్యార్థులున్న స్కూల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు నియమించాలని, హైస్కూల్ సెక్షన్స్ పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. మోడల్ స్కూల్, కేజిబివి, టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 24న హైదరాబాద్ లో ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. కిషన్ రావు, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యులు ఎం రఘుశంకర్ రెడ్డి, తెలంగాణ విద్యా పరిరక్షణ స్టీరింగ్ కమిటీ సభ్యులు వి. రాజిరెడ్డి, కె. నారాయణ రెడ్డి, యూఎస్ పీసీ బాగస్వామ్య సంఘాల రాష్ట్ర బాద్యులు కోల రాజమల్లు, కోహెడ చంద్రమౌళి, జిల్లా బాద్యులు ముల్కల కుమార్ జంకె రాంచంద్రారెడ్డి,ఆవాల నరహరి, కెఎఫ్ జావేద్, వేల్పుల బాలయ్య, చకినాల రాంమోహన్,రాష్ట్ర కౌన్సిలర్స్ కె. రాజమౌళి, సముద్రాల అంజయ్య,అర్కాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ దరఖాస్తుల ఇళ్ల సర్వే



**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అం దించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన సర్వే పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో జోరుగా సాగుతోంది.మంగళవారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు. దరఖాస్తుదారులకు ఇల్లు ఉందా లేదా అనే కోణంలో పూర్తిస్థాయిలో విచారించి వారి ఆధార్ కార్డు ఫ్యామిలీ దాటాను ఎంటర్ చేస్తూ దరఖాస్తుదారులు ఇల్లు నిర్మించబోయే కాలు స్థలంలో ఫోటోలు తీసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించి యాప్‌లో అప్ లోడ్ చేస్తున్నారు.కాగా కొద్ది రోజుల్లోనే ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లులు మంజూరు అయితే విడుదలవారీగా ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనుంది.

## ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని గౌడ కులానికి చెందిన బత్తిని రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె గంగరాజు గౌడ్, బత్తిని ప్రశాంత్, బొడిగె వెంకన్న, బొడిగె శ్రీనివాస్, పూదరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోస్వం వేడుకల్లో భాగంగా స్వామివారికి పుస్తె మట్టెలు, పట్టు వస్త్రాలు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయన గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు యన్న మునీందర్, నలుమాచు రామకృష్ణ, కత్తి రమేష్, పోరండ్ల భాస్కర్, పూసాల భూమేష్, పిట్టల మల్లేశం, గుర్రం సమ్మర్ రెడ్డి, పిల్లి సాయిచందు, చల్ల శివారెడ్డి, చీకట్ల లచ్చయ్య, డో లక్ రాజు, శెట్టిపల్లి దామోదర్, , పోతురాజు, శేఖర్, పూ దరి లక్ష్మ య్య, పూదరి రాములు, గోపాల్ రెడ్డి, అలస లక్ష్మీ నారాయణ, పిట్టల సత్యం, వడ్లకొండ శ్రీనివాస్, యామరమేష మహేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధికి బిజెపి పెద్దపీట



**ప్రజాపక్షం/శంకరపట్నం:** గ్రామాల అభివృద్ధికి మొదటి నుంచి బిజెపి పెద్దపీట వేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తారం, మెట్టుపల్లి, కాచాపూర్, ధర్మారం, కన్నాపూర్, ఆముదాలపల్లి, గద్దపాక గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అంగాహన కల్పించారు. అనిల్ మాట్లాడుతూ తెలంగాణలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రజలకు శఠగోపం పెడుతూ అవినీతితో పేరుకుపోయిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ఆగం చేస్తూ కాంగ్రెస్ నాయకులు రాజభోగాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు జంగా జైపాల్, కనుక సాగర్, వినుకొండ రాజిరెడ్డి, సుధగోని శ్రీనివాస్, అనిల్, శ్రీనివాస్, గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలున్నారు.

## మూఢనమ్మకాలను విడనాడాలి:ఎస్ఐ నరేష్




**ప్రజాపక్షం/ముత్తారం :** మండల ప్రజలు మూఢనమ్మకాలు, గంజాయి రవాణా వంటి వాటికి దూరంగా ఉండాలని ముత్తారం ఎస్సై నరేష్ సూచించారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ ఆవరణంలో ప్రజలకు సైబర్ నేరల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. తెలియని ఫోన్ కాల్స్, ఓటిపీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్టు అంటూ నేరగాళ్లు కొత్త రకం మోసాలకు పాల్పడుతూ న్నారని, ఇటువంటి మోసాలును గ్రహించాలని, డిజిటల్ అరెస్టు అనేది ఉండదని ఇటువంటి చర్యలకు పాల్పడితే పోలీస్ లేదా టోల్ ఫ్రీ నెం 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. మూఢనమ్మకాలతో ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు.గంజాయి వంటి మత్తు పానీయాలను రవాణా చేయవద్దని, దీనిలో కేసు నమోదయితే కుటుంబాలు నాశనం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బందితోపాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య



**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున అమిగల్ల శ్రావ్య(27) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. బంధువులు, పోలీసుల కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన అమ్మిగల్ల ధర్మతేజతో 2020న ఆమె వివాహం జరిగింది. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. రెండేళ్ల క్రితం ధర్మతేజ దుబాయికి వెళ్లగా అప్పటి నుంచి శ్రావ్య కుమారిడితో కలిసి పుట్టినిల్లు తాడికల్‌లో నివాసం ఉంటుంది. దుబాయిలో ఉంటున్న ధర్మతేజ ఫోన్లో మాట్లాడుతూ బార్యను అనుమానించడంతో పాటు వేదింపులకు గురిచేయడం మొదలుపెట్టాడు. సోమవారం రాత్రి దుబాయి నుంచి ధర్మతేజ వీడియో కాల్‌లో శ్రావ్యతో మాట్లాడాడు. అనుమానించడంతో పాటు వేదింపులకు గురిచేయడంతో మనస్థాపానికి గురై శ్రావ్య తన పుట్టినిల్లు తాడికల్‌లో మంగళవారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు శివకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థిని ప్రతిభ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్‌లోని స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయి ర్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్‌లో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విధ్యార్థులు పాల్గొని సత్తాచాటినట్లు చైర్మన్ పాతిమారెడ్డి తెలిపారు. 6వ తరగతి చదువుతున్న ఎన్.విన్మయి 10 మీటర్స్ రేంజ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 76/100 పాయింట్లు సాధించి రెండవ స్థానం సాధించారు. ఈ సంధర్భంగా చైర్మన్ ఫాతిమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని, అమ్మాయి తనకు వీలైన సమయంలో ఎయిర్ రైఫిల్ నేర్చుకుంటూ అద్భుతమైన ప్రదర్శన కనబరిచినట్లు చెప్పారు. తనకు వీలైన సమయంలో ఎయిర్ రైఫిల్ నేర్చుకుంటూ అద్భుతమైన ప్రదర్శన కనబరిచినట్లు చెప్పారు. విధ్యార్థి స్పూర్తిదాయకమని, సమయాన్ని పొదుపుగా సరైన పద్దతిలో వాడితే ఎంతో చక్కగా రాణించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం / ధర్మపురి :** వివిధ కారణాలతో మృతి చెందిన ఇరువురు రైతుల కుటుంబాలకు రైతు భీమా పథకం ద్వారా మంజూరైన రూ.5లక్షల చెక్కులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం టిపిసిసి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు రాందేని మొగిలి లు పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన రైతులు గొల్ల సత్తయ్య, గుడిసెల సతీష్‌లు వివిధ కారణాలతో మరణించగా వారి కుటుంబాలకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు దినేష్ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయిన రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను దినేష్‌కు గ్రామస్థులు వివరించగా, మంత్రి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింహరాజు ప్రసాద్, మహేష్, దేవవరం శరత్, మల్లయ్య, తిరుపతి, డేవిడ్, రఘు, అంజిత్, ప్రశాంత్, గంగరాజు, దుబ్బయ్య పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం లింగాపూర్ శివారులో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను కేశవపట్నం పోలీసులు పట్టుకున్నారు. ఈ సంధర్భంగా అనుమతులు లేకుండా వీణవంక మండలం కోర్కల్ గ్రామం నుంచి హుజురాబాద్‌కు ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను కేశవపట్నం మండలం లింగాపూర్ శివారు వద్ద పట్టుకుని ఇసుక ట్రాక్టర్ నడిపిన వ్యక్తి సుద్దాల దేవుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

# 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి ప్రతి మండలంలో కేటాయించిన లక్ష్యాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ కావాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ లో ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూలును డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. మంగళవారం మోడల్ స్కూల్ నీ స్వచ్ఛత పరిశుభ్రత వాతావరణం పరిశీలించారు.ఉపాధ్యాయుల డైరీని, వారి బోధనను విద్యార్థుల హాజరు శాతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. స్కూల్ వేస్తున్న పెయింట్ ను దగ్గరుండి మరి పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తగు సూచనలు, సలహాలు చేపట్టారు. స్వచ్ఛత పరిశుభ్రత, టాయిలెట్స్ పరిశుభ్రతను పరిశీలించి ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య ని అభినందించారు.

# బిర్లా విద్యార్థినికి ఎయిర్‌ఫైల్ షూటింగ్‌లో ప్రథమ బహుమతి




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 3వ తరగతి విద్యార్థిని మరియం బాను బాలికల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందారని వ్యాయామ విద్య విభాగాధిపతి సుంకరి మురళీధర్ తెలిపారు. ఈ నెల 3న స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలో ఆమె అద్భుతమైన ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతితో పాటు రూ.10 వేల నగదు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. వీరిని పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డైరెక్టర్ డా.బబిత విశ్వనాథన్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేసి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తల్లిపాలే పుట్టిన బిడ్డకు ఎంతో బలం

**ప్రజాపక్షం/ముత్తారం:** తల్లిపాలే పుట్టిన బిడ్డకు ఎంతో బలం అని,బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించడం ద్వారా చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్వాడీ టీచర్ రజిత అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశంమని అమ్మపాలు అమృతం అని, నవ జాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దో హదపడతాయని, ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని తెలిపారు.అనంతరం చిన్నారులకు అన్న ప్రసన్న, అలాగే గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. అంగన్వాడి ఆయాలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడికి గజమాలతో ఘన సన్మానం




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవకుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షులు పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో పార్టీ జెండాలు ఏర్పాటు చేయడంతో పాటు పార్టీ చిహ్నమైన కమలపు పువ్వు గుర్తు పిన్నులను కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ఎమ్మెల్సీలకు రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మాజీ ఎమ్మెల్యేలకు పార్టీ కార్యకర్తలకు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ముత్తారం :** మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగినేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి సోదరుడు శీను బాబు చిత్రపటాలకు జగన్ మోహన్ రావు రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో మూడు కోట్ల 40 లక్షల వ్యయంతో నూతన సబ్ స్టేషన్ మంజూరుతో రైతుల్లో ఆనందం మంత్రి శ్రీధర్ బాబు నింపాడని అన్నారు.గత పాలకులు ప్రజలను విస్మరించి శాత్రాజ్ పల్లి గ్రామ అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక శ్రీధర్ బాబు దృష్టికి మేము తీసుకపోవడం ద్వారానే ఈ సబ్ స్టేషన్ మంజూరు చేయించడమే కాకుండా, ఏడు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్డు కు హామీ ఇచ్చారని అన్నారు. మంథని నుంచి ఓడేడు వరకు రూ. 60 కోట్ల రూపాయలతో రోడ్డు మంజూరు చేయించి, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నారని, గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న పాలకులు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, డైరెక్టర్ బుచ్చం రావు, మాజీ సర్పంచులు తాటిపాముల వకుళా రాణి శంకర్,రాపల్లి రామన్న, మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చారి,సూదాటి సంపత్ రావు, గుజ్జ లింగారావు, మహిళా నాయకురాలు పారునంది ధనలక్ష్మి, దాసరి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామంకి చెందిన వీరస్వామి వృత్తి రీత్యా లారీ డ్రైవర్.విరస్వామి కొడుకు అవినాష్ చదువు మానేసి ఖాళీగా ఉండడంతో ఏదైనా టెక్నికల్ కోర్సు లో జాయిన్ అయ్యి జాబ్ కోసం ప్రయత్నాలు చేయాలని భావించగా గ్రామానికి శ్రీపతి రాజు గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మనోజ్ గౌడ్ స్వయంగా కరీంనగర్ ఇన్స్టిట్యూట్ కి వెళ్ళి 50% ఫీజు రాయితీ మాట్లాడి మిగతా 50% ఫీజు చెల్లించారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుకి, ఉద్యోగాల్లో అవకాశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. గత 6 ఏళ్లుగా పెద్దపల్లి జిల్లా లో విద్యా వైద్యం, క్రీడలు, పెళ్లి లకు నిరుపేద ప్రజలకి తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని, తమకి ఉన్నంతలో ఎల్లపుడూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# కిడ్స్ అథ్లెటిక్ మీట్‌కు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత శనివారం స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో భగత్ నగర్ లోని సిద్ధార్థ స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న ఎల్. దేవాన్షి ఉత్తమ ప్రతిభ కనబర్చింది. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 7 వ తేదిన జనగాం జిల్లా ధర్మకంచ స్టేడియంలో నిర్వహించే అండర్ 10 విభాగంలో 60 మీటర్స్ రన్నింగ్ మరియు బ్రాడ్ జంప్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థిని దేవాన్షిని ఈ సందర్భంగా అబినందించారు.

# మా దారి మాకు ఇప్పించండి మహాప్రభో..?



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తాము పొలానికి వెళ్లే దారి తమకు ఇప్పించి న్యాయం చేయాలని సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన చాట్ల సర శ్రీను, స్వరూప రాయగట్టు, పద్మ స్వామి దంపతులు తమ ఆవేదనను వెళ్లి బుచ్చారు. మండలంలోని రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన వీరికి సర్వేనెంబర్ 871లో వారసత్వంగా వచ్చిన కొంత భూమి కలదు. కొంత భూమిని వారిలో వారే అమ్మకం కొనుగోలు జరుపుకోన్నారు. సాట్ల శ్రీనుకు 26 గుంటల భూమి, రాయగట్టుకు 1.7 ఎకరాల భూమి, స్వామికి రెండు ఎకరాల భూమి కలదని వారు తెలిపారు. వారి యొక్క అవసరం నిమిత్తం ఒక రెండు ఎకరాల భూమిని 2013 వ సంవత్సరంలో నోముల రాఘవరెడ్డికి అమ్మకం చేసినట్టు సాట్ల రాయగట్టు తెలిపారు. నోముల రాఘవరెడ్డికి తమ పొలానికి వెళ్లే దారిని మినహాయించే భూమి అమ్మకం జరిపినట్టు రాయగట్టు పేర్కొన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి అదే దారి గుంట వెళ్లి వ్యవసాయ పనులను చేసుకుంటున్నామని గత సంవత్సరం కాలం నుండి నోముల రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు 15 మీటర్ల వెడల్పు గల దారిని చెడగొట్టి నాన్న ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. భూమి పై హక్కులు ఎవరికి కలవు, ఆ దానికి సంబంధించి హకు ్కలు ఎవరికి కలవు అని రేగడి మద్దిగుంట గ్రామంలో రైతులను ఇతర పెద్ద మనుషులను విచారించి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని చాట్ల శ్రీను రాయగట్టు స్వామి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# వంతెన నాణ్యతపై అధికారుల పరిశీలన

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వంతెన నిర్మాణ పనులు ప్రస్తుతం మూడు సంవత్సరాలకు పైగా పనులు నిలిచిపోగా అట్టి పనులను మంగళవారం స్టాండటిక్ ప్రైవేట్ కంపెనీవారు వంతెన నిర్మాణానికి సంబంధించిన నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. గతంలో నాణ్యత లోపంతో గడ్డార్లు కూలిపోయిన విషయం తెలిసిందే.అయితే వంతెన నిర్మాణానికి సంబంధించిన గుత్తేదారును కాంట్రాక్ట్ ను రద్దుచేసి నూతనంగా మరో ప్రైవేట్ కంపెనీ వారికి ఇటీవలే నిర్మాణ పనులను అప్పగించిన సంగతి విజితమే.మళ్లీ వంతెన నిర్మాణ పనులు చేపట్టవలసి ఉండగా గతంలో జరిగిన పనులు నాణ్యతతో ఉన్నావా లేవా అనే కోణంలో సంబంధిత అధికారులు నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్నట్లు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు.



## పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి : డిఇఒ

**ప్రజాపక్షం/జన్నారం :** గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు సాంకేతికతను వినియోగించాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. మంగళవారం రోజున జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికా నుంచి ప్రసారమయ్యే ఆన్ లైన్ డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు అవసరమని, ఆన్ లైన్ తరగతుల ద్వారా పిల్లలకు నాణ్యమైన బోధన అందించవచ్చున్నారు. దిక్సూచి ఫౌండేషన్ చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు జీవనవంతం

**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమగూడెం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి మూలాధారం. ప్రతి తల్లి బిడ్డకు తప్పకుండా తల్లిపాలను ఇవ్వాలి అని తెలిపారు. జననం తర్వాత ఆరు నెలలపాటు పసిబిడ్డకు తల్లిపాలే ఇచ్చి, ఆ తర్వాత అనుబంధ ఆహారాన్ని ప్రారంభించి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాల ప్రాధాన్యతపై బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు వకుళాదేవి, సుజాత, అశోక్, ఆశా కార్యకర్త కాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

### తాండూర్‌లో భవన నిర్మాణ కార్మికుల సంఘం జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/తాండూర్ :** మండలంలోని తాపీ సంఘం భవన్ వద్ద భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2003 ఆగస్టు 5న భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆవిర్భవించిందని, అప్పటి నుంచి ప్రభుత్వాలతో నిరంతర పోరాటాలు సాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. తాపీ సంఘం నాయకులు అశోక్, తాండూరి మొండయ్య, పూదరి మల్లేష్, జాఫర్ ఖాన్, వన్నెజాజుల శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు

## విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వార్షిక పరీక్షల కోసం ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.



బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యాశాఖ అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో కార్మిక క్రీడాకారుల పట్ల నిర్లక్ష్యం

ఎస్‌కె బాజీ సైదా

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** క్రీడల పట్ల ఆసక్తి ఉన్న కార్మికులను ప్రోత్సహించాల్సిన సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నట్లు ఎఐటియుసి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె.బాజీ సైదా ఆరోపించారు. మంగళవారం విడుదలచేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో విధులు నిర్వహిస్తూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనే కార్మికుల అవసరాల్ని పట్టించుకోకుండా యాజమాన్యం ప్రవర్తిస్తోంది అన్నారు. ఈ సందర్భంగా బాజీ సైదా మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్న స్పోర్ట్స్ సూపర్వైజర్ల వలన పలువురు కార్మిక క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 11 ఏరియాల్లో దాదాపు 2వేల మంది ఉద్యోగులు కోల్ ఇండియా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటున్నారు. అయినా యాజమాన్యం ప్రతి ఏటా క్రీడల కోసం అరకొరగా బడ్జెట్ మంజూరు చేస్తోంది. గత మూడు సంవత్సరాలుగా క్రీడా దుస్తులు, షూలు, ఇతర మెటీరియల్స్ పంపిణీ చేయడం జరగలేదు. పాత సామాగ్రితోనే కార్మికులు పోటీల్లో పాల్గొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆసక్తి ఉన్నవారు తమ ఖర్చులతో సామాగ్రి కొనుగోలు చేసి ప్రాక్టీస్ చేస్తున్నారు అని వివరించారు. సింగరేణి స్థాయి క్రీడల నిర్వహణపై యాజమాన్యం పదే పదే హామీలు ఇస్తున్నా, వాటిని ఆచరణలో పెట్టడం లేదు. సంస్థ స్థాయిలో గత 7 ఏళ్లుగా స్పోర్ట్స్ ఆఫీసర్ లేని దుస్థితి నెలకొంది. కొన్ని ఏరియాల్లో స్పోర్ట్స్ సూపర్వైజర్లు లేకపోవడంతో కార్మిక క్రీడాకారులకు సరైన దిశానిర్దేశం లేదు. ఏళ్ల తరబడి ఒకే చోట ఉన్న సూపర్వైజర్లను బదిలీ చేయాలి. ఖాళీలను భర్తీ చేయాలి అని డిమాండ్ చేశారు. ఇప్పుడు స్పందించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఎరుకల కులస్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లోని లక్ష్మి గార్డెన్‌లో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉంగ్రాల ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో దాదాపు 6 లక్షల ఎరుకల జనాభా ఉన్నా ఏ రాజకీయ పార్టీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. ఎరుకల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి 5 గుంటల భూమి, బ్యాంకు లింక్ లేకుండా రూ.10 లక్షల రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఏకలవ్య పాఠశాలలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు రూ.2,500 చొప్పున



నేరుగా జమ చేయాలని కోరారు. తెల్ల పందుల పెంపకం కోసం శిక్షణతో కూడిన సహాయం అందించాలని సూచించారు. ఎరుకల స్థితిగతులపై ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేసి, రూ.500 కోట్ల ప్యాకేజ్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ స్పందన లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మొగిలి శేఖర్, సహాయ కార్యదర్శి నడిగడ్డ కుమార స్వామి, ఉండాడి వెంకటేష్, మహిళ ఉపాధ్యక్షురాలు కుర్ర రజిత, రెవెల్లి ఓదెలు, ఉంగ్రాల సంతోష్, దుగ్యాల రవికుమార్, కెమసారం సమ్మయ్య పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలి




**ప్రజాపక్షం / తాండూర్ :** పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను తక్షణమే చెల్లించాలని మధ్యాహ్న భోజనం కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తాండూర్ ఎంఇఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం సమక్షంలో సిసిఓ డాటా ఎంట్రీ ఆపరేటర్ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాగం రాజారాం మాట్లాడుతూ కోడిగుడ్లు, వంట సామగ్రికి సంబంధించిన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులు చేసి భోజనం నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మధ్యాహ్న భోజన కార్యక్రమం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు తగిన జీతాలు, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 6న వంటలు బంద్ చేసి, హైదరాబాద్‌లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే సమ్మెలో పాల్గొననున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అక్కపెల్లి కమల, ఉరడి సరిత తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి ప్రజలు విశేష స్పందన చూపించారు. కిమ్స్ మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి, చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి మొత్తం 37 మంది హాజరు కాగా వారిలో 18 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులు అధైర్యపడకుండా ముందుకు రావాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రతన్ గేన్, లయన్ అరుణ్ లోయ, నేత్ర చికిత్స నిపుణుడు శ్రీనాథ్, శిబిర ఇన్‌చార్జి గోపి పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత

**ప్రజాపక్షం / కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో మంగళవారం మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాంపూర్ ఐటిడిఎ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. పలకలు, పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. చెప్పులు లేకుండా వచ్చిన ముగ్గురు విద్యార్థులకు చెప్పులు అందించి ఆదర్శం చూపించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడు అట్కపురం రమేష్ మాట్లాడుతూ పాఠశాలలోని పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించామని చెప్పారు. విద్య, సేవల పట్ల ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సత్తయ్య, పెద్ద నరసయ్య, చొప్పదండి వెంకటేష్, తాండ్ర నవీన్, కొత్తూరు నరసయ్య, కర్రావుల సాయి పాల్గొన్నారు.



## స్థానికులకు ఉపాధి కల్పించాలి

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** సిర్పూర్ పేపర్ మిల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ మంగళవారం విద్యార్థి, నిరుద్యోగ జెఎసి నేతలు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా కన్వీనర్ పొన్న రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రాయితీలతో పునఃప్రారంభమైన పేపర్ మిల్లు, స్థానికులను కాదని ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు కల్పిస్తోందని ఆరోపించారు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో మిల్లు యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేదన్నారు. ఇప్పటికే 150 మందికి పైగా స్థానిక నిరుద్యోగులు దరఖాస్తులు ఇచ్చినా వాటిని పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాపరమైన అధికారి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలె సాయికృష్ణ, ఎండి ముజామిలుద్దీన్ హైమద్, ఎండి అఖిల్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో టైర్లు మాయం

ప్రజాపక్షం/తాండూర్ : తాండూర్ మండలం లోని అచ్చాపూర్ గ్రామంలో ఇంటి ముందు రాత్రి నిలిపి ఉంచిన ఆటోకు టైర్లు మాయమైన ఘటన మంగళవారం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన వేముల రాకేష్ తన ఆటోను సోమవారం రాత్రి ఇంటి ముందు రహదారి పక్కన నిలిపి ఉంచాడు. ఉదయం లేచి చూసేసరికి మూడు టైర్లు లేకుండా ఉండటాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు టైర్లను అపహరించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## బీమా కోసం ఖాతా మార్పు చేయాలి

### డిజిఎం ఎస్.అనిల్ కుమార్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : ప్రమాద బీమా లాభాలు పొందడానికి సింగరేణి ఉద్యోగులు సంస్థ సూచించిన బ్యాంకుల్లోనే శాలరీ ఖాతాలు కొనసాగించాలని డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో శ్రీరాంపూర్ ఏరియాలో 218 మంది ఉద్యోగులు ఇతర బ్యాంకుల్లో ఖాతాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రమాద సమయంలో బీమా ప్రయోజనాలు అందకుండా పోవచ్చని హెచ్చరించారు. ఎస్‌బిఐ, యూనియన్, కెనరా, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకుల్లో ఖాతాలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదవశాత్తు జరిగే సంఘటనల్లో కుటుంబాలకు బీమా సొమ్ము అందదని తెలిపారు.



## తాగుబోతు అల్లుడిని చంపిన అత్త

ప్రజాపక్షం/ముధోల్ : తాగుబోతు అల్లుడిని చంపిన అత్త జైలుకు వెళ్లిన ఘటన ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో చోటుచేసుకుంది.మృతుడు నజీమ్(45) భార్య ఫిర్యాదు దారులు షేక్ సాహెబీ తెలిపిన వివరాల ప్రకారం నాందేడ్ జిల్లా హిమాయత్ నగర్ కు చెందిన వాసులు,గత 10 సంవత్సరాల నుండి ఇటుక బట్టీలపై పని చేస్తు కుటుంబ సమేతంగా ఇక్కడే ఉంటున్నారు.షేక్ నజీమ్ రోజు తాగి వచ్చి కొట్టేవాడని తెలిపింది.సోమవారం ఫిర్యాదు దారి పనికోసం వేరే ఊరికి వెళ్ళడం ఆమె తల్లి రహిమున్నిసా ఇంటో ఉండడంతో తాగి వచ్చి ఆమెను లైంగికంగా వేధించి కొట్టగా ఆసుపత్రికి వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చి అదేరోజు రాత్రి ఎవరు లేని సమయంలో అల్లుడైన షేక్ నజీమ్ ను కర్రలతో తలపై బలంగా కొట్టి గొంతు నులుపుడంతో చనిపోయాడు.ఫిర్యాదు దారులైన షేక్ సాహెబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరస్థురాలిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ముధోల్ సీఐ మల్లేష్ తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




ప్రజాపక్షం/నిర్మల్ : జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండాలని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశభక్తి ప్రతిఫలించాల్సిందిగా సూచించారు.వేదిక వద్ద త్రాగునీరు,పండ్లు,ఫలహారాలు విద్యార్థులకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వేడుకల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ముందుగా పరిశీలించి మైదానం చదును, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ వంటి అంశాల్లో లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శకటాలు,స్టాల్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య సిబ్బంది, మందులు,అగ్నిమాపక బృందం అందుబాటులో ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత కట్టుదిట్టం చేయాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్



ప్రజాపక్షం / జైపూర్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్ సూచించారు. మంగళవారం జైపూర్ మండలంలోని కుందారం పిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, వైద్య సిబ్బందికి తగిన సూచనలు చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అసంక్రమణ వ్యాధులపై నిఘా పెట్టాలని, గర్భిణుల 100 శాతం నమోదు చేసి ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ సమయంలో లింగ నిర్ధారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. స్త్రీల నిష్పత్తి తగ్గుతోన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా నివారణకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బందితో కలసి వ్యవస్థీకృత చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనుమానిత కేసులు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లకు పంపించాలని, అక్కడ ఉచితంగా అందుతున్న 72 రకాల పరీక్షలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. పిహెచ్‌సిలలో ఐఇసి పోస్టర్లు అతికించాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావ్య, డాక్టర్ స్పందన, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక అంశాలపై అవగాహన



ప్రజాపక్షం/లక్ష్మణచందా : లక్ష్మణచందా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరికి శారీరక,మానసిక అంశాలపై నిజాం ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ డాక్టర్ రమేష్,సంతోష్ లు లక్ష్మణచందా ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా కలిగే అనర్థాలు రేడియేషన్ ప్రభావం వలన కలిగే దుష్పరిణామాలు, ఫిజియోథెరపీ చికిత్స ద్వారా నరాలకు సంబంధించిన వ్యాధుల బారిన పడకుండా అవకాశం ఉందని అంతే కాకుండా ప్రతిరోజు ఉదయం సాయంత్రం నడకతో పాటు ఎక్సర్సైజ్ అదే విధంగా మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకున్న వాళ్ళం అవుతాము అని మాట్లాడడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుడు రాజశేఖర్,ఐ ఇ ఆర్ పి విఠల్,సి.ఆర్ పి. సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.



## వరి క్షేత్రాలను పరిశీలించిన ఎఒ

ప్రజాపక్షం/సోన్ : మండలంలోని వెల్మల్ గ్రామ శివారులో గల వరి పంటను మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ మంగళవారం పరిశీలించారు.వరి పంట నాటిన 30 రోజులలోపు మొగి పురుగు పంట దిగుబడులను దెబ్బతీసే అవకాశం ఉంటుందని నివారణకు క్లోరంత్రానిలిప్రోల్,థాయో విథక్సమ్ గులికలు 2.5 కిలోలు ఒక ఎకరానికి చల్లుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఉమామహేశ్వరి,రైతులు దిలీప్,పిండి మల్లయ్యలు పాల్గొన్నారు.

## ముధోల్ మండల సేవాదళ్ అధ్యక్షుడిగా అనిల్



ప్రజాపక్షం/ ముధోల్ : కాంగ్రెస్ పార్టీ ముధోల్ మండల సేవాదళ్ అధ్యక్షుడిగా మండలంలోని అష్టా గ్రామానికి చెందిన కనకాపురం అనిల్ ను పార్టీ పెద్దలు నియమించారు.ముధోల్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్ మంగళవారం అతనికి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాదళ్ అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని మార్గనిర్దేశం చేశారు.పార్టీ అభివృద్ధి కోరకు పని చేసిన వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని హామీనిచ్చారు.సేవాదళ్ అధ్యక్షుడిగా నియామకమవడంతో కనకాపురం అనిల్ ను అభినందించారు.



# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ప్రజాపక్షం / తిర్యాణి : ఆగస్టు 9న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాజ్ గోండు సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గుణవంత్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం తిర్యాణి మండల కేంద్రంలో ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను ఆదివాసీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో గోండు, కోలాం, తోటి, పర్ధాన్, నాయకపోడ్ వంటి తొమ్మిది ఆదివాసీ తెగల ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరవ్వాలి అని కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్ వద్ద జరిగే కార్యక్రమానికి ఆదివాసీ సాంప్రదాయ డోలు వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో హాజరై దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్ మెడి కుర్సెంగ మోతిరాం, నాయకులు కుద్మేత అర్జున్, కోట్నాక గణపతి, మడావి శంకర్, కుద్మేత కేశవరావు, అర్క చిన్ను, మడావి పర్బత్ రావు పాల్గొన్నారు.



# న్యూలోలంలో స్వచ్ఛదనం ర్యాలీ

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : నిర్మల్ జిల్లా, దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం ర్యాలీ,డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్ హాజరై,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం,పరిశుభ్రత, తడి, పొడి చెత్తల వేర్పాటు,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ప్రాముఖ్యతను తెలియజేస్తూ,ఇళ్లలో,పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,తద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని సూచించారు.మహిళా సంఘాల సభ్యులు గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ,నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో పరిశుభ్రత పట్ల ప్రజల్లో కొత్త ఆలోచనను, స్ఫూర్తిని నింపాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్,ప్రధాన ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి ,వివో రాణి,ఆశ వర్కర్ లలిత,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటా శుభాలే

ప్రజాపక్షం/నేరడిగొండ : నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో ఇచ్చోడ మండలంలోని ధరంపురి,ఆయా మండలాల టిఆర్ఎస్ నాయకులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంట శుభాలే జరుగుతున్నాయి.సంక్షేమ ఫలాలు అందుతున్న తరుణంలో ఇంకో పార్టీలో ఉండే బదులు కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజలకు ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ సేవ చేసిన భాగ్యం కలుగుతుందని పార్టీలో చేరామని తెలిపారు.వారికి ఇంచార్జ్ సాదరంగా ఆహ్వానించి నియోజకవర్గ అభివృద్ధిలో పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,సద్దాం,సీనియర్ నాయకులు రాజు రెడ్డి,కన్వీనర్ వసంతరావు,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 7న ఎఐటియుసి అనుబంధ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జిల్లా మహాసభ

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రమేష్ ఖానాపూర్ ఐసిడిసి సిడిపిఓ నాగలక్ష్మిని కలిసి అంగన్వాడీ టీచర్ అనుబంధ సంస్థ అయినా ఏఐటియుసి జిల్లా నాలుగవ మహాసభ ఈ నెల 7వ తేదీన ఉన్నందున వినతి పత్రం అందజేవారు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో జరగబోయే ఏఐటియూసీ అనుబంధ సంస్థ ఆయిన అంగన్వాడీ టీచర్స్ హెల్పర్ మహాసభ ఈ నెల 7వ తేదీన నిర్మల జిల్లా టి.ఎన్.జి భవనం లో జరుగుతుందని,దీనికి ఐఏటిసి అనుబంధ అంగన్వాడి టీచర్,హెల్పర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విలాస్,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ చారి హాజరవుతారని,ఈ సందర్భంగా జిల్లాలో గల అంగన్వాడీ టీచర్లు,హెల్పర్ లు హాజరై సభను విజయవంతం చేయాలని,అంగన్వాడి టీచర్ల,హెల్పర్ల సమస్యలను ఏమైనా ఉంటే ఈ సభ ద్వారా తెలియజేయలని,ఈ సభ ద్వారా ఏలాంటి సమస్యలు ఉన్న తెలియజేస్తే రాష్ట్ర కార్యవర్గ యూనియన్ ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తారని అన్నారు

## మంత్రి పొంగులేటిని కలిసిన గ్రామపాల అధికారుల బృందం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** గ్రామపాలన అధికారులుగా తమకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరం రుణపడి ఉంటామని ఇటీవల ఎన్నికైన గ్రామపాలన అధికారులు మంగళవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌ను సచివాలయంలో కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామపాలన అధికారుల సంఘం నాయకలు పృథ్వీరాజ్ మాట్లాడుతు ప్రజా ప్రభుతకవంలో తమవంతుగా అన్ని విధాలుగా ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. రైతులకు అన్ని వేళలా తమ సేవలను అందిస్తామని మంత్రికి మాటిచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సాయినాథ్, సంతు, గంగాధర్, ప్రశాంత్ తదితరలు పాల్గోన్నారు.

## ఒకరు ఇక్కడికి, మరొకరు అక్కడికి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆర్మూర్ డివిజన్ సబ్ కలెక్టర్‌గా అభిగ్యాన్ మాలవియా మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆర్‌డివో రాజాగౌడ్ ప్రమోషన్‌పై హనుమకొండ ఆర్‌డివోగా వెళ్ళారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది, ఆర్‌డివో కార్యాలయం సిబ్బంది ఒకరికి స్వాగతం పలుకుతు మరొకరికి వీడ్కోలు పలికారు. కొత్తగా వచ్చిన సబ్ కలెక్టర్‌కు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. వెళ్ళిపోతున్న రాజాగౌడ్ కూడా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేసినన్ని రోజులు తనకు సహకరించిన ఆర్‌డివో సిబ్బందికి, తహసీల్ కార్యాలయ సిబ్బందికి, డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వాగతం, వీడ్కోలు పలికిన వారిలో ఎంవిఐ వివేకానంద రెడ్డి, ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ డిఎం హెచ్‌వో డాక్టర్ రమేష్, ఆర్‌డివో సిసి అరవింద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు డిటిలు పాల్గొన్నారు.

### జనహిత పాదయాత్రపై

## బిజెపి, బిఆర్ఎస్ అవహేళన సరికాదు

### మండల అధ్యక్షుడు దొనికని దయానంద్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎన్నికలవేళ ఇచ్చిన హామీలు నెరవేర్చిన బిజెపి నాయకులు, నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఖానాపూర్ మండలంలో నిర్వహించిన జనహిత పాదయాత్రపై అవగాహన లేని మాటలు మాట్లాడకుండా ఉందన్న ఖానాపూర్ మండల అధ్యక్షుడు దొనికిన దయానంద్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తను మాట్లాడుతూ గత ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన పాదయాత్ర విజయవంతం చేసినందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి లు ఒక పార్టీ అవినీతి చేసి రాష్ట్రం మొత్తం అప్పుల కుప్పగా మార్చిందని,నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్లు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్‌ఆత్మచైర్మన్ తోట సత్యం,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేందర్,కావాలి సంతు,షాబీర్ పాషా, శంకర్, గంగా నర్సయ్య,సత్యనారాయణ,ద్యావతి రాజేశ్వర్, శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనానరు.

## బైంసా పట్టణంలో శ్రీ సరస్వతీ విద్యా పీఠం



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యాపీఠం ప్రాంత స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యా ఈ కార్యక్రమానికి క ముఖ్య అతిథిగా ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు.ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ,విద్యా రంగములో క్రమశిక్షణ,భారతీయ సంస్కృతిని రక్షించడములో విద్యా రంగములో కేవలము శిశు మందిరములు మాత్రమే పని చేస్తున్నావని పేర్కొన్నారు.ప్రధాన వక్తగా శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ శరీర మాద్యం ఖలు ధర్మ సాధనమ్ మనము ఏమీ సాధించాలన్న మన శరీరము ఆరోగ్యము ఉండాలి. శరీరము ఆరోగ్యాంగా ఉంటేనే మనసు ఆరోగ్యముగా ఉంటుంది.ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి ఒత్తిడి అంతయూ దూరమవుతుంది ప్రభుత్వములు కూడా ఆటలకు విశేష ప్రాధాన్యతను కలిగించాయి. ముఖ్యముగా నూతన జాతీయ విద్యా విధానములో విశేష ప్రాధాన్యత కల్పించారు.గెలుపు ఓటములు సర్వ సాధారణము గెలిచిన వారు అఖిల భారత స్థాయిలో పాల్గొని మన శ్రీ సరస్వతీ విద్యా పీఠమునకు చక్కటి పేరు ప్రతిష్టలు తీసుకొనిరావాలన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు,ప్రాంత శైక్షనిక్ ప్రముఖ్ కృష్ణమాచార్యులు, విభాగ్ అధికారులు పాల్గొన్నారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేంద్రాలను గుర్తించి రద్దుచేయాలి



పిఓడబ్ల్యూ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజలను మోసం చేస్తున్న సృష్టి ఫెర్టిలిటీ కేంద్రాలను గుర్తించి వారి హాస్పిటల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మంగళవారం రోజున, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల జిల్లా వైద్య అధికారి కి(డిఎంఓ)డాక్టర్ నైనాగారికి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కే.లక్ష్మి మాట్లాడుతూ సంతానం కావాలని ఆశతో సృష్టి పర్టిలిటీ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు.సంతానం లేని వారి బలహీనతలను ఆసరా చసుకుని రాష్ట్రంలోనూ జిల్లాలో ఫెర్టిలీటీ సెంటర్లో సరోగసి పేరుతో అనధికారకంగా పిల్లలు లేని దంపతులను మోసం చేస్తూ డబ్బు దండుకుంటున్నారు.జిల్లాలో వీర్యకణాల సేకరణ కేంద్రాలలో ఈ అక్రమ దందాలు జరుగుతున్నాయి అన్నారు.ప్రజల అవసరాలను శాస్త్రీయంగా తీర్చే బదులు ఎటువంటి అడ్డు అదుపు లేకుండా ప్రజలను మభ్యపెట్టి కోట్ల సంపాదనకు అలవాటు పడుతున్నారు.ఈ కార్యక్రమంలో (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా నాయకులు లక్ష్మి, కమల, రుక్మ, విజయ, కవిత, లత, తశ్రీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సిరిగందపు శ్రీనివాస్(36) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి ప్రమాద వశాత్తు చెరువులో మునిగి మృతి చెందారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో అంత్యక్రియలకు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పెద్దలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మీ కోసం మేము సేవా సంస్థను సంప్రదించారు. గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ కోలా ఇంద్రకరణ్, కుమార్, గుండ్ల గంగాధర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంజనీ కుమార్, సాయిలు, సతీష్ తదితరులు ఈ సమాచారాన్ని సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్యకు తెలియచేశారు. వెంటనే స్పందించిన మీ కోసం మేము సంస్థ శ్రీనివాస్ అంత్యక్రియల నిర్వహణ కోసం రూ 10,000 ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి గ్రామ పెద్దల సమాక్షంలో అందించింది. ఈ సహాయం శ్రీను కుటుంబానికి కొంతలో కొంత ఊరట కలిగించిందని, అలాగే గ్రామస్తులు సైతం వాట్సాప్ ద్వారా స్పందిస్తూ తలా కొంత ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ పెద్దలు, వారి కుల సంఘ పెద్దలు, మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ దివ్యాంగుల పురాణవాస అభివృద్ధి ఆర్గనైజేషన్ మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి పంక్షన్ హాల్ గ్రైండ్లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సట్టి సాయన్న హాజరై మాట్లాడారు.నిరుపేదలైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు,ప్రతి గ్రామంలో 5 శాతం రిజర్వేషన్ ప్రకారంగా స్థలము లేని దివ్యాంగులకు స్థలము కేటాయించాలని,స్థలము ఉన్న దివ్యాంగులకు మొదటి విడుత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మంజూరు చేయాలని అన్నారు.అలాగే మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ముత్యం మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు 35 కిలోల అంత్యోదయ కార్డులను,మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 15000 రూపాయల పెన్షన్ పెంచాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా దివ్యాంగులకు 6000 పెన్షన్ పెంచాలని తదితర సమస్యలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.భగవాన్,కోశాధికారి టి.భూమేష్,ప్రచార కార్యదర్శి సముద్రాల సత్యనారాయణ,జనరల్ సెక్రెటరీ చిన్నక్క,ముధోల్ నియోజకవర్గం ఇచ్చార్జి ఎస్ కే.భాస్కర్,మామడ మండల్ ఇన్చార్జి ఎన్ గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.



## బస్సులో దొరికిన బ్యాగ్ అప్పగింత

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిజామాబాద్ నుండి నిర్మల్ వస్తున్న బస్సులో ఒక బ్యాగ్ దొరికింది కండక్టర్ గమనించి నిర్మల్ డిపోలో అప్పగించారు. డిపోమేనేజర్ కె.పండరీ ఆధ్వర్యంలో డిపో అధికారులు అది తెరిచి చూడగా 7 గ్రాముల బంగారు చైన్ సెల్ ఫోన్ ఆధార్ కార్డులు,పాన్ కార్డులు ఉన్నాయి.ఆధార్ కార్డు పై ఉన్న సెల్ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి సదరు వ్యక్తి ని పిలిపించి వివరాలు అడగగా మేము బస్సులో ఎక్కి బ్యాగ్ పోయింది అని దిగిపోయాము అని చెప్పారు.డిపో క్యాషియర్ ఎన్.ఆర్.శేఖర్ బ్యాగును అప్పగించారు.బ్యాగును భద్రంగా అప్పగించిన విలాస్ కండక్టర్ ను డిపోమేనేజర్ అభినందించారు.

**నిర్మల్ బస్టాండ్‌లో రాఖీ కౌంటర్..డిఎం పండరీ**


దూర ప్రాంతాలకు సోదరులకు రాఖీ కట్టడానికి వెళ్లలేని సోదరీమణుల కోరకు నిర్మల్ బస్టాండ్‌లో ఆర్టీసీ ప్రత్యేక రాఖీ కౌంటర్ ను ఏర్పాటు చేసింది.కార్గొ ద్వారా రాఖీలు పంపడానికి ఈ సౌకర్యం కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు.ఈ కౌంటర్ దగ్గరకు వచ్చి బుక్ చేసినచో మీ రాఖీ లు వేగంగా భద్రంగా చెర వేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కిషోర్,స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి,కంట్రోలర్లు పి.ఆర్.గోపాల్,గజపతి ఉన్నారు.

## 7న ఎడపల్లిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**ప్రజాపక్షం/ఎడపల్లి :** విద్యుత్ సబ్ డివిజన్ ఎడపల్లి పరిధిలోని బోధన్ రూరల్, ఎడపల్లి మండలం, రెంజల్ మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 7వ తేదిన నిర్వహించనున్నట్లు ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ ప్రభాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధన్ రూరల్, ఎడపల్లి మండలం, రెంజల్ మండలాల గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ఎడపల్లి మండల కేంద్రంలోని 33కేవి సబ్ స్టేషన్ వద్ద గురువారం ఉదయం 10:30నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు హాజరు కావాలని కోరారు.

# కాళేశ్వరంపై విషం చిమ్ముతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర బీడు భూములను సస్యశ్యామలం చేయడం కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం విషం చిమ్ముతుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రాష్ట్ర మాజీ నీటి పారుదల,హెల్త్ మినిస్టర్, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వీక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ అన్ని అనుమతులతో నిర్మించిన కాళేశ్వరం మీద విషం చిమ్ముతున్నది కాంగ్రెస్ పార్టీ అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ములుగు:** కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ హయాంలో నిర్మించారనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేని కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబులు ఆరోపించారు. మంగళవారం ములుగు జిల్లా కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఒక గుండెకాయ అని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, పోరిక గోవింద్ నాయక్, తాటి కృష్ణ, వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి, పాల్గొన్నారు.

**జనగామ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు దుష్ట ప్రచారాన్ని తిప్పికొట్టాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి దయాకర్‌రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం జనగామలోని యశ్వంతాపూర్ సమీపంలో గల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు, పోకల జమున, గద్దల నర్సింగరావు, రమణారెడ్డి, బాల్నె సిద్దిలింగం పాల్గొన్నారు.

**ఇంట్లోనే హరీష్‌రావు ఫవర్ పాయింట్ ప్రజంటేషన్ వీక్షించిన పల్లా ...** కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఫవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. బిఆర్ఎస్ కార్యాలయం నుండి హరీష్‌రావు ఫవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా గాలికి గాయమై ఇంటి వద్దనే ఉంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఇంట్లోనే వీక్షించారు.





## బిసి రిజర్వేషన్లకు మద్దతు తెలపాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న పోరాటానికి ప్రతీ ఒక్కరూ మద్దతు తెలపాలని ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా వారికి మద్దతు తెలుపుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిశోర్‌రెడ్డి, సుంచు సంతోశ్, మేరుగు మల్లేశంగౌడ్, జాటోతు బాలునాయక్, నరేందర్‌రెడ్డి, వల్లపు నారాయణ, తలారి అశోక్, రామగిరి సురేశ్, సెగ్గెం రాములు, వల్లపు సైదులు, వల్లపు ఐలోని పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కొల్లాపురం గ్రామంలో మంగళవారం కొత్త రేషన్ కార్డుల అబ్దిదారులకు మాజీ ఉపసర్పంచ్ కారం లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకలు బొయిన పల్లి సతీష్‌రావు పంపిణీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన తర్వాత తెలంగాణ గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. కార్యక్రమంలో నాయకలు భుక్య బోస్ గుర్రం శ్రీనువాస్ సోమయ్య అశోక్ అమరేందర్ వీరభద్రం భద్రయ్య తాటి నాగయ్య లలిత

# కావాలనే బిఆర్ఎస్‌పై ఆరోపణలు

## మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**ప్రజాపక్షం/మరిపెడ :** కావాలనే కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, గాదె అశోక్ రెడ్డి, ఆయూబ్, తేజావత్ రవీందర్, హరినాయక్, కాలు నాయక్, దిగజర్ల ముఖేష్, పులుసు చిరంజీవి గౌడ్,గాయం జగదీశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రటరీ ఆఫ్ అకాడమిక్స్ కె.వసుంధరదేవి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంగళవారం సందర్శించి కళాశాలలో నిర్వహించే వివిధ అంశాలపై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, రాజేశ్, నాగరాజు, దిలీప్, రాంబ్రహ్మచారి, అనిత, శివరామకృష్ణ, అలీ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిని కొటిన వారిపై కఠిన చర్యలు

### పిఆర్‌టీయు డిమాండ్





**ప్రజాపక్షం/గూడూరు :** సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానాగరం పాఠశాలలో ఉపాధ్యాయునిపై చేయి చేసుకున్న ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేసి కఠన చర్యలు తీసుకోవాలని సోమవారం పిఆర్‌టియు గూడూరు అధ్యక్షుడు సోనబోయిన రవి చంద్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని సీతానాగరం గ్రామంలోని పాఠశాలను సందర్శించిన వారు సీతానాగరం పాఠశాల ఘటనను తీవ్రంగా ఖండించారు.ఈసంఘటనలో హింసకు పాల్పడిన వారిపై తక్షణమే కఠన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఉపాధ్యాయులు భద్రత నిర్ధాదించడానికి తగిన రక్షణ చర్యలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పిఆర్ టి సభ్యులు పాల్గోన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాల్సిందే : ఎంపి రవి



**ప్రజాపక్షం/జనగామ :** ఆర్‌బిఐ స్పూర్తి ప్రధాత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీపై పెట్టాల్సిందే అని నాగర్ కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి అన్నారు. కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాదన సమితి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త లక్ష పోస్టు కార్డుల ఉద్యమమం ప్రారంభించగా మంగళవారం డిల్లీలో ధర్నాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్ లేకుంటే ఆర్‌బిఐ లేదన్నారు. కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితీ జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోటుపై పెట్టాలనే డిమాండ్‌తో గత కొంత కాలంగా పోరాటం చేయడం జరుగుతుందన్నాను. కార్యక్రమంలో ఓబిసి జాతీయ అధ్యక్షులు కిరన్, కరెన్సీపై అంబేద్కర్ పోటో సాదన సమితీ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, చంద్రహాస్, బి సంపత్, పెద్ది వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం



**ప్రజాపక్షం/ములుగు :** అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్బంగా మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమణి, జివిఎస్ఎన్ ప్రసాద్, గణేష్, రామారావు, రాజ్యలక్ష్మి , పావని, జి శ్రీనివాస్ పద్మ, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్యాంక్‌ఎక్కి యువకుడు హల్‌చల్

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ పట్టణంలోని బాణాపురం ప్రాంతానికి చెందిన నాగులపల్లి వంశీ అనే యువకుడు ధర్మకంచెలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎక్కి హల్‌చల్ చేశాడు. తన చెల్లి తప్పిపోయిందని పోలీస్‌లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వలనే తాను ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నానని వాపోయాడు. అయితే వంశీ తన స్నేహితుడి వద్ద 50వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బుల కోసం తన ఇంటికి వచ్చే స్నేహితుడికి వంశీ చెల్లెలితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరు పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. అయితే తన చెల్లి తప్పిపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. స్థానికులు వంశీకి ధైర్యం చెప్పి కిందకు దింపారు.

## ఇసుక దందా అరికట్టాలంటూ తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ నాయకుల అక్రమ ఇసుక దందాను ఆపాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టి అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ అధ్యక్షతన నేలపై బైఠాయించి బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ వాగులో నుండి ట్రాక్టర్లలో ఇసుకను తరలించేటపుడు అక్కడ పంచాయితి సెక్రటరీని పెట్టి ఇసుక ట్రాక్టర్లను తరలించాలని, లేకుంటే బీఆర్ఎస్ పార్టి ఆధ్వర్యంలో ఇసుకను తరలించకుండా ప్రజల పక్షాన బీఆర్ఎస్ కార్యకర్తలు ట్రాక్టర్లకు అడ్డంగా పడుకుంటారన్నారు.తహసీల్దార్ అండాలుకు వినతిపత్రం అందజేశారు. మల్లేష్, రాంసింగ్‌నాయక్, రవి, నవీన్, ప్రదీప్‌రెడ్డి, సుందర్, సోమనర్సయ్య, జెలందర్ రెడ్డి, యాకయ్య, మహేష్, కిష్టయ్య, వెంకటేశ్వర్లు, అర్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.